జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | మంగళవారం 8 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 219 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967







# కొండాపూర్‌లో ఉద్రిక్తత...

జెండా గద్దె వివాదం

ఇరువర్గాల మధ్య తోపులాట.. పోలీసుల లాఠీఛార్జ్

రంగంలోకి అధికారులు.. శుక్రవారం ఇరువర్గాలతో చర్చలకు నిర్ణయం

**సిరికొండ, ప్రజాజ్యోతి:**

సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో జెండా గద్దె నిర్మాణం వివాదాస్పదంగా మారడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానిక బంజారా వర్గం, గ్రామస్తుల మధ్య నెలకొన్న అభిప్రాయ భేదాలు తీవ్ర స్థాయికి చేరుకుని ఇరువర్గాల మధ్య తోపులాటకు దారితీశాయి. పరిస్థితి చేయిదాటే అవకాశం ఉండటంతో పోలీసులు రంగప్రవేశం చేసి లాఠీఛార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

**గ్రామకంఠం స్థలంపై వివాదం**

గతంలో కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో బంజారా భవన నిర్మాణానికి గ్రామకంఠం భూమిని కేటాయించినట్లు స్థానికులు తెలిపారు. అనంతరం తండాలు ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పడినప్పటికీ బంజారా భవనం వారి ఆధీనం లోనే కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. అయితే బంజారా భవనం ముందు ఉన్న ఖాళీ గ్రామ కంఠం స్థలంలో దేవుడి జెండా గద్దె పేరుతో నిర్మాణం చేపట్టడంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఈ అంశం రెండు వర్గాల మధ్య వివాదానికి కారణమైంది.

**అనుమతులపై అభ్యంతరాలు**

గద్దె నిర్మాణానికి సంబంధించి ముగ్గులు వేసి పనులు ప్రారంభించగా గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న గ్రామ కార్యదర్శి

- మిగతా2లో

## డోంగ్లీ మండలంలో పలు గ్రామాల్లో వీధి కుక్కల స్వైర విహారం. .భయాందోళనలో గ్రామ ప్రజలు





గుంపులుగా తిరుగుతూ దాడులు కామరెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని పలు గ్రామాలలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా 8 నుంచి 10 కుక్కలు గుంపులుగా తిరుగుతూ చిన్నారులు, వృద్ధులు,ద్విచక్ర వాహనదారుల పై దాడులకు తెగబడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

## అనామలీస్, అన్ మ్యాపింగ్ జాబితాలో నోటీసులు నమోదు

ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా అనామలీస్, అన్ మ్యాపింగ్ జాబితాలో నోటీసులు జనరేట్ అయిన వారికి నోటీసులు అందజేత, హియరింగ్ నిర్వహణ, ఆమోదించిన దరఖాస్తుల పై రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.అనామలీస్, అన్ మ్యాపింగ్ జాబితాలో నోటీసులు నమోదు అయిన వాటిని సంబంధిత ఓటర్లకు అందజేసే ప్రక్రియ వేగవంతం చేయాలని సి. ఈ. ఒ ఆదేశించారు.



## కాంగ్రెస్ హామీలన్నీ అమలు చేయాలి..






## ప్రజావాణికి ఒకే ఒక దరఖాస్తు

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఒకే ఒక దరఖాస్తు అందింది. అందిన దరఖాస్తు రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యపై ఉండటంతో సంబంధిత అధికారులు దరఖాస్తును స్వీకరించి పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలు తమకు ఎదురవుతున్న వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ అండ

. . . పోలీసు కమిషనర్ సాయిచైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని పోలీసు కమిషనర్ సాయిచైతన్య అన్నారు. పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీ-రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని సోమవారం గిరిరాజు ప్రభుత్వ కాలేజీ ఆడిటోరియంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్, సబ్-ఇన్‌స్పెక్టర్ తదితర ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ,సరైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు పోటీ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా వారిని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అభ్యర్థులు ఈ 60 రోజుల శిక్షణను ఎంతో విలువైన అవకాశంగా భావించి, ప్రతిరోజూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరై అధ్యాపకులు సూచించే విధంగా కష్టపడి చదివి నిరంతరం సాధన చేయాలని కమిషనర్ సూచించారు. కేవలం శిక్షణకు హాజరవడం మాత్రమే కాకుండా ప్రతిరోజూ నేర్చుకున్న అంశాలను పునశ్చరణ చేసుకుంటూతమ బలహీనతలను గుర్తించి వాటిని అధిగమించేలా కృషి చేయాలని అన్నారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధించవచ్చని అభ్యర్థులకు పోలీస్ కమిషనర్ భరోసా కల్పించారు. ఈ ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం 60 రోజుల పాటు కొనసాగుతుందని, హైదరాబాద్‌కు చెందిన భాగ్య కిరణ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, నిపుణులచే అభ్యర్థులకు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని,ఈ శిక్షణ కార్యక్రమం నిజామాబాద్‌లోని గిరిరాజ్ కళాశాల ఆడిటోరియంలో కొనసాగుతుందన్నారు. శిక్షణలో భాగంగా పోలీస్ రిక్రూట్‌మెంట్ పోటీ పరీక్షలకు అవసరమైన వివిధ అంశాలపై అభ్యర్థులకు సమగ్ర అవగాహన కల్పించనున్నారు. పరీక్షలో ప్రశ్నలను వేగంగా, కచ్చితంగా పరిష్కరించే విధానం, సమయపాలన, పరీక్షా విధానం, ముఖ్యమైన అంశాలపై దృష్టి పెట్టడం వంటి అంశాల్లో నిపుణులచే మార్గదర్శకత్వం అందించనున్నారు. అలాగే అభ్యర్థుల్లో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా శిక్షణ అందించడంతో పాటు, నిరంతర సాధన ద్వారా పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రోత్సహించనున్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి, భాగ్య కిరణ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ భాగ్య కిరణ్, నిజామాబాద్,ఆర్మూర్, బోధన్,సి.టి.సి ఎ. సి.పి లు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, నిజామాబాద్ టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, నిజామాబాద్ రూరల్ సిఐలు సతీష్ కుమార్, శ్రీనివాస్,మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత, సిసిఆర్బి ఎస్ఐ వరప్రసాద్ రెడ్డి, ఎస్సైలు హరిబాబు, సందీప్,?సునీల్, సిసిఆర్బి ఎస్ఐ వెంకట్రావు, ఫాకల్టీ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

. . . ప్రజావాణిలో ఆర్ఎస్‌పీ జిల్లా కమిటీ ఫిర్యాదు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ యాజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్ పీ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు మాట్లాడుతూ ఒక గర్భిణీ మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన సమయంలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్, ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ యాజమాన్యంతో కుమ్మక్కై ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేరని తప్పుడు సమాచారం ఇచ్చి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారని ఆరోపించారు. కేవలం రూ.25 వేలలోనే ప్రసవం పూర్తి చేస్తామని చెప్పి చివరకు రూ.85 వేల వరకు బిల్లు వసూలు చేశారని తెలిపారు. ఈ విషయమై బాధిత కుటుంబం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అనంతరం?హాస్పిటల్ యాజమాన్యం తరఫున ముగ్గురు వ్యక్తులు బాధిత మహిళ ఇంటికి వెళ్లి తెల్ల కాగితంపై సంతకం చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి, బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. బాధితులను భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత దారుణమన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన హాస్పిటల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకునిబాధిత మహిళకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత కుటుంబంతో కలిసి హాస్పిటల్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అలాగే ఈ విషయంపై డీఎంహెచ్ఓ కార్యాలయానికి ఫిర్యాదు చేసి వారం రోజులు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని, సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నిజాముద్దీన్, సునీల్, రంజిత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు





నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) : అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవర్తించిన తీరు, పోలీసుల ద్వారా చేయించిన భౌతిక దాడులను నిరసిస్తూ నిజామాబాద్ నూతన కలెక్టరేట్ వద్ద నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులను కలసి ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిగాల మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీల అమలును కోరుతూ నల్ల టీషర్టులు ధరించి శాంతియుతంగా అసెంబ్లీకి వెళ్తున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దౌర్జన్యం చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. నర్సాపూర్ మహిళా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని లాగడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి, మహిళల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు , జగదీష్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలను కిందపడేసి, తొక్కి, తీవ్రంగా గాయపరిచారని ఆరోపించారు. మహిళా ప్రజాప్రతినిధిపై జరిగిన దాడికి, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిపిన భౌతిక దాడులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పాలన చేతకాకపోతే రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేసి గద్దె దిగాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, నిరంకుశ పాలన సాగిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.

# గూపన్పల్లి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**కలెక్టర్ కు పీడీఎస్ యు వినతి**



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ నగరంలోని గూపన్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కి పీడీఎస్ యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు ఎం.డి. నసీర్, నగర ప్రధాన కార్యదర్శి ఆర్. వినోద్ కుమార్ మాట్లాడుతూ, పాఠశాలలో సుమారు 130 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నప్పటికీ వారికి సరిపడా కనీస మౌలిక వసతులు లేవని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బాలికలు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కేవలం రెండు మూత్రశాలలు మాత్రమే ఉండటం సిగ్గుచేటన్నారు.పాఠశాలలో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, తరగతి గదులు, పరిశుభ్రత తదితర సౌకర్యాలను మెరుగుపరచ డంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, అందరికీ యూనిఫాం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పాఠశాలకు అందుతున్న అమ్మఒడి, ఇతర ప్రభుత్వ నిధులను ఏ విధంగా వినియోగించారో అంశంపై సమగ్రంగా పరిశీలించి, అవసరమైన నిధులను పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలను క్షేత్రస్థాయిలో సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, కాలపరిమితిలో అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు, తల్లిదండ్రులను కలుపుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీ ఎస్ యు నగర సహాయ కార్యదర్శి ఆల్గోట్ సృజన్, నగర కోశాధికారి మణితేజ, తాదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది

. . . నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల...



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల విమర్శించారు. నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బడ్జెట్, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా 6 గ్యారెంటీలు,420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. రూ.2,000 పెన్షన్‌ను రూ.4,000 చేస్తామని, ఇంట్లో ఇద్దరికి ఇస్తామని ఆశ చూపి ఓట్లు వేయించుకున్నా రని ఆరోపించారు. గత 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా ఎదిగిందని కొనియాడారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలతో రైతులను,పేద ప్రజలను ఆదుకున్న ఘనత కేసీఆర్‌దే నని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ దేశానికే ధాన్యాగారంగా మారిందన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ విఫల పాలనపై శాంతియుతంగా అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. 420 హామీల ఫ్లెక్సీల ప్రదర్శన, ధర్నాలు, బైక్ ర్యాలీలు, నిరసనలు విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు శాంతియు తంగా నిరసన తెలుపుతుంటే ప్రభుత్వం అడ్డుకోవడం అప్రజాస్వామికమని అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జగదీష్ రెడ్డి,మాజీ మంత్రి ఎమ్మెల్యే సుజాత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు, ప్రభుత్వం ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ వైఫల్యాలను గమనిస్తున్న ప్రజలు ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ వైపు వస్తున్నారని, ప్రతినిత్యం భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని సర్వేలు కూడా స్పష్టం చేస్తున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, సిర్ప రాజు, మాజీ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్, నవీద్ ఇక్బాల్, అబ్దుల్ మతీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో 12వ డివిజన్ ధర్మపురి హిల్స్ యువ నాయకుడు ఎస్.కె.అమీర్ జలాల్ తన మద్దతుదారులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ సాధారణంగా ఏదైనా లాభం పొందాలనుకునే వారు అధికార పార్టీలో చేరుతారని?కానీ ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతుండటం ప్రజల్లో వస్తున్న మార్పుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను,?ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో మళ్లీ ఆదరణ పెరుగుతోందని రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మళ్లీ సీఎం కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బిగాల అన్నారు. ప్రతి డివిజన్‌లో బీఆర్ఎస్‌లో జరుగుతున్న భారీ చేరికలు దీనికి నిదర్శనమని , రానున్న రోజుల్లో ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి మరింత ఆదరణ పెరిగి, తెలంగాణ ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కడతారని గణేష్ బిగాల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవీద్ ఇక్బాల్, సమీ, సనా ఉల్లా,?సిర్ప రాజు, సుజిత్ సింగ్, ప్రభాకర్ రెడ్డి, దండు శేఖర్, జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా షూస్, సాక్స్ పంపిణీ



**ప్రజా జ్యోతి, ఏర్గట్ల సెప్టెంబర్ 07:** మండలంలోని దోంచంద గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసిన షూస్, సాక్స్‌లను సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ లింగారెడ్డి సునంద విద్యార్థులకు షూస్, సాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఉచితంగా షూస్, సాక్స్ అందించడం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుకు నిరసనగా ఏర్గట్లలో రాస్తారోకో

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, సెప్టెంబర్ 7:** తెలంగాణ అసెంబ్లీకి నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఏర్గట్ల మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఏర్గట్ల మండల అధ్యక్షుడు రాజపూర్ణానందం మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించేందుకు వెళ్తున్న తమ పార్టీ ఎమ్మెల్యేలను అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల గొంతుకగా నిలుస్తున్న బీఆర్ఎస్ నాయకులను అణచివేసే ప్రయత్నాలను సహించేది లేదన్నారు. ప్రభుత్వం నియంతృత్వ పోకడలను విడనాడి అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో ఎర్గట్ల మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ.. జై కేసీఆర్.. కాంగ్రెస్ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు.

# డిచ్‌పల్లిలో రోడ్డెక్కిన బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే లపై దాడులు ఆపాలి
తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బాజిరెడ్డి జగన్ ధర్నా
ప్రభుత్వ తీరుపై బాజిరెడ్డి జగన్ ఆగ్రహం

**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 7** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులపై జరుగుతున్న దాడులు, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. డిచ్‌పల్లి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని వారు పేర్కొన్నారు.

**ఎమ్మెల్యేలపై దాడులు ఆపాలి....**

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బాజిరెడ్డి జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల తరఫున అసెంబ్లీలో సమస్యలను ప్రశ్నించే ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం, వారిపై దౌర్జన్యానికి పాల్పడటం సమర్థనీయం కాదన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ నాయకులు చేపడుతున్న నిరసనలను అణచివేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని, రాజకీయ కక్ష



సాధింపు చర్యలకు పాల్పడకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని డిమాండ్ చేశారు.

**మహిళా ఎమ్మెల్యేపై దురుసు ప్రవర్తనపై ఆగ్రహం...**

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో పోలీసులు వ్యవహరించిన తీరుపై బాజిరెడ్డి జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళా ప్రజాప్రతినిధితో మర్యాదగా వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అందుకు విరుద్ధంగా వ్యవహరించడం ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించేలా ఉందని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్న తీరుపైనా ఆయన విమర్శలు చేశారు. ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన ప్రజాప్రతినిధుల గొంతును అణచివేయడం ద్వారా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించలేదని అన్నారు.

**రోడ్డుపై బైఠాయించి నిరసన....**

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బాజిరెడ్డి జగన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో స్థానికంగా రాజకీయ వేడి కనిపించింది. ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలను పరిష్కరించలేరని బాజిరెడ్డి జగన్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.

**ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం..**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని బాజిరెడ్డి జగన్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులపై దాడులు పునరావృతమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శక్కరీ కొండ కృష్ణ,సర్పంచ్ లు యూసఫ్, గంగారాం, ఒడ్డెం సబిత నర్సయ్య, పార్టీ సీనియర్ నాయకులు సాకలి సాయిలు, పద్మారావు, దాసరి నర్సయ్య, సాంబారి మోహన్, కోర్వ దేవేందర్, మొచ్చ శ్రీను, బుచ్చమ్మ, సుగంధర్, రవి, సురేష్ కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

# దళిత స్పీకర్ పై ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యల పై ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఫైర్
సభ్యత్వం రద్దు చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్

**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ తాత మధుసూదన్(తాత మధు) గౌరవ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా పరిగణిస్తున్నామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా నీచమైన రాజకీయంగా తాత మధు వ్యాఖ్యలను అభివర్ణించారు. గౌరవప్రదమైన ఓ దళిత స్పీకర్ ను అవమానించే విధంగా సభ వెలుపల వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ చర్య పై బి ఆర్ఎస్అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా తాత మధు సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని పునరుద్ఘాటించారు. అటు బి ఆర్ఎస్ నాయకులు సభ వెలుపల చేస్తున్న చేష్టలను తప్పుబట్టారు. తమ కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య హక్కుగా ప్రతి సభ్యుడికి మాట్లాడే అవకాశం కల్పించడం జరుగుతుందని గుర్తు చేస్తూ... ఇప్పటి వరకు ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ సభకు రాకపోవడం సిగ్గుచేటన్నారు.



# పీ.ఆర్.టి.యూ.-టి.ఎస్ మాజీ అధ్యక్షుడు భార్గవ్‌కు ఘన సన్మానం

**ఇందల్వాయి: ప్రజా జ్యోతి. సెప్టెంబర్. 7** ఇందల్వాయి మండల కేంద్రంలో పీ.ఆర్.టి.యూ.-టి.ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కే. భార్గవ్‌ను నూతన మండల అధ్యక్షుడు టి. ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి మాజీ అధ్యక్షుడు కే. భార్గవ్ అందించిన సేవలను కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీ.ఆర్.టి.యూ.-టి.ఎస్ ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్, స్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయికుమార్, మండల కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు, ఎన్. విజయ్, కే. శ్రీనివాస్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాన్సింగ్ బాబా దేవాలయానికి భూమిపూజ

రూ.21 లక్షలతో మందిర నిర్మాణం



**డిచ్‌పల్లి, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 7:** డిచ్‌పల్లి మండలం బీబీపూర్ తండా శివారులో గిరిజనుల ఆరాధ్య దైవమైన మాన్సింగ్ బాబా దేవాలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాన్సింగ్ బాబా ఆశీస్సులతో తండా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

**రూ.21 లక్షల అంచనా వ్యయం..**

ఆలయ నిర్మాణానికి సుమారు రూ.21 లక్షలు వ్యయం అవుతుందని ఆలయ చైర్మన్ బాదావత్ రఘునాథ్ తెలిపారు. చాలా కాలంగా మాన్సింగ్ బాబా దేవాలయాన్ని నిర్మించాలనే ఆకాంక్ష గ్రామస్తుల్లో ఉందని, ప్రస్తుతం మందిర నిర్మాణానికి భూమిపూజ చేయడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

**గ్రామస్తుల చిరకాల ఆకాంక్ష**

మాన్సింగ్ బాబా మందిర నిర్మాణం గ్రామస్తుల చిరకాల ఆకాంక్షగా ఉందని గ్రామ పెద్దలు తెలిపారు. మందిర నిర్మాణం పూర్తయితే తండా ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి భక్తులు, దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దయాలు రాజేష్, గణేష్, పరశురాం, మాను, మాజీ సర్పంచ్ బలరాం, మాంజి ప్రకాష్, రమేష్, నాందేవ్, గులాబ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన జూనియర్ అసిస్టెంట్‌కు ఘన వీడ్కోలు

నాలుగేళ్ల సేవలను కొనియాడిన ఏరుగట్ల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల సెప్టెంబర్ 07:** ఏర్గట్ల ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన జూనియర్ అసిస్టెంట్ కోమలికి పాఠశాల ఆవరణలో వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు నాలుగు సంవత్సరాల పాటు పాఠశాలలో విధులు నిర్వహించిన కోమలి కంప్యూటర్ వర్క్, బిల్లుల నిర్వహణ, ప్రభుత్వం జారీ చేసిన జీవోలు, ఇతర పరిపాలనా పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధిలో తనవంతు బాధ్యతను నిర్వర్తించారని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కొమరగిరి కృష్ణాచారి తెలిపారు. పాఠశాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎంతో ఓపికగా, క్రమబద్ధంగా నిర్వహిస్తూ అప్పగించిన పనులను దృఢ సంకల్పంతో విజయవంతంగా పూర్తి చేశారని ఉపాధ్యాయ బృందం కొనియాడింది. కోమలి సేవలను ప్రశంసిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన గ్రహీత కోమలి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల సహకారంతోనే తన విధులను సమర్థవంతంగా నిర్వహించగలిగానని తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిరుద్దీన్, ప్రసాద్, రాజ నరసయ్య, గంగాధర్, ప్రవీణ్ శర్మ, ట్వింకిల్, గంగా మోహన్, సమిత, సబిత, జ్యోతి, రిషిక, కృష్ణవేణి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 116 ఫిర్యాదులు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 116 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా బీజేపీ నేత అరెస్ట్



**ప్రజాజ్యోతి, బాల్కొండ ప్రతినిధి, సెప్టెంబర్ 7:** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బాల్కొండ మండల బీజేపీ అధ్యక్షుడు అంబటి నవీన్‌ను బాల్కొండ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అంబటి నవీన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తోందని ఆరోపించారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతూ వారి ఆశలపై నీళ్లు చల్లుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఆయన అన్నారు.

# మాజీ సర్పంచ్ అరటి బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ వి.జి. గౌడ్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 7** ఇందల్వాయి: మండల కేంద్రంలోని చంద్రాయన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అరటి బాలయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ వి.జి. గౌడ్ పరామర్శించారు. బాలయ్య మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వి.జి. గౌడ్ మాట్లాడుతూ.. అరటి బాలయ్య తమతో ఎంతో ఆత్మీయంగా, కలిసిమెలిసి ఉండేవారని గుర్తు చేసుకున్నారు. తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఆమె తనతో ఎంతో చక్కగా మాట్లాడేవారని తెలిపారు. అనారోగ్య కారణాలతో ఆమె మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. బాలయ్య కుటుంబ సభ్యులు, ఆమె కుమారుడు రఘును ఎమ్మెల్సీ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిలువరి దాస్, రాష్ట్ర నాయకులు పాశం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మోసపూరిత హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రజల తరఫున ప్రశ్నిస్తూ ఈరోజు సిరికొండ మండలంలో బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం... హామీలు అమలు చేసే వరకు మా పోరాటం ఆగదు
ప్రజల కోసం ప్రజల గొంతుకగా ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ నారబోయిన శ్రీనివాస్ భూషణ్ రెడ్డీ సురేందర్ చిన్న గంగారెడ్డి సిరికొండ మాజీ మాజీ సర్పంచ్ , వాల్గొట్ గంగా దాసు, రాజారెడ్డి, కొండూరు నర్సారెడ్డి దేవిధస్, జగన్,రాజారెడ్డి కొండూరు మైలారం దయానంద్ కార్యకర్తలు పాల్గొన్నారు,

# హామీలను వెంటనే అమలు చేయాలి

ప్రజావాణిలో సామూహికంగా దరఖాస్తులు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, సెప్టెంబర్ 7:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ ఏర్గట్ల మండల అధ్యక్షుడు రాజపూర్ణానందం డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి, రెండేళ్లు పూర్తయినా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా రాజపూర్ణానందం మాట్లాడుతూ.. ఏర్గట్ల మండలంలోని గ్రామాల్లో ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, తులం బంగారం, స్కూటీ ఇస్తామని హామీ ఇచ్చారని, రైతులకు రైతు భరోసా, 24 గంటల ఉచిత విద్యుత్, రైతు కూలీలకు రూ.12,000, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉద్యోగ నియామక పట్టిక, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు రూ.4,000 పింఛన్, ఆటో కార్మికులకు రూ.12,000, విద్యార్థులకు ఫీజు బకాయిల చెల్లింపు వంటి హామీలను అమలు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య వ్యవస్థ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ హామీల అమలును ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు.

**ప్రజావాణిలో సామూహికంగా దరఖాస్తులు**

హామీలను అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఏర్గట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సామూహికంగా దరఖాస్తులు అందజేశారు. కుటుంబాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం లబ్ధి చేకూర్చాలని వారు డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనార్టీలు, విద్యార్థులు, యువత, రైతులకు సంబంధించిన డిక్లరేషన్లను వెంటనే అమలు చేయాలని రాజపూర్ణానందం కోరారు. ప్రభుత్వం హామీలను అమలు చేయకపోతే గ్రామగ్రామాన ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, యువజన నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు ప్రజావాణికి 37 ఫిర్యాదులు

స్వీకరించిన పోలీస్ కమిషనర్ సాయిచైతన్య




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 37 ఫిర్యాదులు అందాయి. వీటిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వీకరించారు. ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐలు, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలన్నారు. ప్రజలు వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలిపారు.

# తాళ్ళ రాంపూర్, దోమచంద గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, సెప్టెంబర్ 7:** ఏర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్, దోమచంద గ్రామాల్లో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. తాళ్ల రాంపూర్ గ్రామంలో ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్, దోమచందా గ్రామంలో సర్పంచ్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డితో పాటు తహసీల్దార్ జె. మల్లయ్య ఆధ్వర్యంలో కార్డులను పంపిణీ చేశారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ రేషన్ సేవలు మరింత సులభంగా అందనున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు




**ఇందల్వాయి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక కొందరు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని డీసీసీ వైస్ ప్రెసిడెంట్, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ తారాచంద్ నాయక్ అన్నారు.

ఇందల్వాయి మండలంలోని తిరుమన్‌పల్లి సొసైటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని అన్నారు. మహిళలకు బతుకమ్మ చీరలు అందించడంలో గత ప్రభుత్వం ఇచ్చిన చీరలకే పరిమితం కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలను మహిళలు సంతోషంగా ధరిస్తున్నారని తారాచంద్ నాయక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతుంటే వాటిని ఓర్వలేక ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో ప్రజల కోసం ఏం చేశారో చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. విమర్శలు చేసే పద్ధతిని మార్చుకోవాలని, ప్రజలకు వాస్తవాలను వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల కిషన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలకృష్ణ ఉప సర్పంచ్ రవి.. రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాలబార్ లో జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ప్రారంభం



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) : మాలబార్ గోల్డ్, డైమండ్స్ ల సహజరత్నాల ఆభరణాలకు సరికొత్త రూపాన్ని అందస్తూ నైరా కలెక్షన్ ను వినియోగదారులు సోమవారం ఆవిష్కరించారు. నిజామాబాద్ లో నిర్వహిస్తున్న ఈ బ్రాండ్ జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ కి నైరా కలెక్షన్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా వినియోగదారులు రత్నాలు, అన్ కట్ ఆభరణాల తరుగుచార్జీలపై 25 శాతం వరకు తగ్గింపును పొందవచ్చని, ఈ ఆఫర్ ఈనెల 14 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన పనితనం, రత్నాల ప్రత్యేకత, విలక్షణమైన సౌందర్యాన్ని ప్రధానంగా , సాంప్రదాయ ఆభరణాల తయారీ నైపుణ్యాన్ని, అభివృద్ధి చెందుతున్న డిజైన్ అభిరుచులను, వినియోగదారుల ప్రాధాన్యతలను మేళవించడంపై మలబార్ గోల్డ్ డైమండ్స్ దృష్టిని సారిస్తుంది అని, నైరా కలెక్షన్ ఆవిష్కరణతో పాటుగా జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ప్రారంభంపై, సహజ స్వభావాన్ని కాపాడేలా ఈ కళాత్మకత కలెక్షన్ ను తీర్చిదిద్దామన్నారు. ఆభరణాల నాణ్యత, పారదర్శకత, నమ్మకమైన కొనుగోలు ప్రమాణాలకు భరోసానిచ్చే ఆభరణాలను వినియోగదారులకు అందిస్తున్నా మని మరింత చేరువ కావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ అక్షయ్, షోరూం మేనేజర్ ప్రశాంత్, మార్కెటింగ్ మేనేజర్ ఈమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర కనీస వేతనాల సలహా బోర్డులో సిఐటియు సంఘాన్ని చేర్చాలని దిష్టిబొమ్మ దగ్ధం




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కనీస వేతనాల సలహా బోర్డులో కేంద్ర కార్మిక సంఘాలను సభ్యులుగా చేర్చకుండా నియమించటాన్ని నిరసిస్తూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని నాందేవ్ వాడలో నిరసన ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు ప్రజలకు నష్టం కలిగించే పద్ధతుల్లో కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు ఉపయోగపడటానికి నిత్యం కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్న సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాలను ప్రాతినిధ్యం కల్పించకుండా చేయటన్ని కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒకవైపు కార్మిక చట్టాలను మార్చడంతో పాటు కార్మిక సంక్షేమాల కోసం పనిచేస్తున్న సంఘాలను నిర్లక్ష్యం చేయటం ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుందని, ఇది ఎట్టి పరిస్థితుల్లో సరైన విధానం కాదని ప్రభుత్వం తన ఆలోచనను, విధానాన్ని మార్చుకొని కేంద్ర కార్మిక సంఘాలను కనీస వేతనాల సలహా బోర్డులో సభ్యత్వాలను ఇవ్వాలని ,లేనియెడల బిజెపి నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక్స్ సంఘాలు ఐక్య పోరాటాలకు సిద్ధపడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిలు స్వర్ణ, నరేష్, జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, నాయకులు సందీప, సరిత, మురళి, వేణు, సాయిలు, తదితరులతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికై ఛలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలోని కేజీబీవీ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్ల వేతనాల పెంపు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 11 ఛలో హైదరాబాద్ ప్రచార కరపత్రాలను నిజామాబాద్ సౌత్, నార్త్ కేజీబీవీల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు ఏళ్లుగా వేతనాలు పెరగలేదని, పైగా పని భారం పెరిగిందన్నారు. సమస్యలు పరిష్కరించమని విన్నవిస్తే, అదనంగా నైట్ డ్యూటీలు వేశారని ఆరోపించారు. కేజీబీవీ ల పట్ల జత ప్రభుత్వం కంటే కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడేళ్లుగా అధికారులను ప్రభుత్వాన్ని ప్రజాప్రతినిధులను కలిసి విన్నవిస్తూనే ఉన్నామని, ఇక పోరాటం తప్ప మరోమార్గం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాలను తక్షణమే అమలు చేయాలన్నారు. అకౌంటెంట్, వర్కర్లకు నిబంధనలకు, జాబ్ చార్ట్ కు భిన్నంగా ఇటీవల కేటాయించిన నైట్ డ్యూటీలను రద్దు చేయాలన్నారు. వారానికి ఒకరోజు సెలవు చొప్పున వర్కర్లకు వీక్లీఆఫ్ అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులు భర్తీచేసి పనిభారం తగ్గించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో అర్హతలు ఉన్న నాన్ టీచింగ్ సిబ్బందికి వెయిటేజీ ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ వయసును 65 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేసి ఉద్యోగ, ఆరోగ్యభద్రత కల్పించాలన్నారు. ఈనెల 11న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్, వర్కర్లు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది అఖిల, నగ్మా, రజిని, బాలమణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఊట్ పల్లి గ్రామ సర్పంచ్ ప్రశాంతి తిరుమలేష్ రూ.5 లక్షల నిధులతో డ్రైనేజీ పనులు ప్రారంభం...



**ప్రజా జ్యోతి ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ రూరల్.. సెప్టెంబర్ 7..** బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలోని 3వ వార్డు ఎస్సీ కాలనీలో రూ.5 లక్షల నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రశాంతి తిరుమలేష్ మాట్లాడుతూ, ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నరేందర్ గౌడ్ కార్యదర్శి పృథ్వీరాజ్ గ్రామ పెద్దలు వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హామీల అమలుపై నిర్లక్ష్యం తగదు

**ప్రజావాణిలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ వినతి**




**ఇందల్వాయి, సెప్టెంబర్ 07,( ప్రజా జ్యోతి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఎంపీడీవో అనంతరావుకు వినతిపత్రాన్ని అందజేశారు.

ప్రధాన డిమాండ్లు ఒ అంశాలు:

**ఆరు గ్యారంటీలు నెరవేర్చాలి:**

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఎలాంటి కోతలు లేకుండా, పూర్తిస్థాయిలో లబ్ధిదారులందరికీ వర్తింపజేయాలని వీజీ గౌడ్ స్పష్టం చేశారు.

**ప్రభుత్వ తీరుపై విమర్శలు:**

ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులైనా హామీలు అమలు చేయడంలో తీవ్ర ఆలస్యం జరుగుతోందని, ఇది ప్రజలను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు.

**ఉద్యమ హెచ్చరిక:**

ప్రజాసమస్యల పట్ల, ఇచ్చిన మాట పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే రాబోయే రోజుల్లో ప్రజలు, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిలువరిదాస్. రాష్ట్ర నాయకులు పాశంకుమార్. బంజారా సేవా సమితి జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్. గడ్కోల్ శ్రీనన్న . లౌడియా అనిల్ కుమార్. చింతల దాస్. సాంబార్ మోహన్. నామాల గంగారం. నాయకులు పాల్గొన్నారు

# శ్రీ ఏక చక్రేశ్వర శివాలయం బోధన్ ఆఖరి శ్రావణ సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు





**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 7.** బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రవేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు మరియు అభిషేకం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రావణ మాస ఆఖరి సోమవారం కావున చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పాదయాత్ర చేస్తూ బోధన్ శివాలయం కు చేరుకొని కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం స్వామివారి కి హారతి అన్న ప్రసాదం స్వీకరించిన అనంతరం చుట్టుపక్కల నుంచి వచ్చిన గ్రామ ప్రజలకు శివాలయం ఈవో రాములు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించి ప్రతి ఒక్కరు స్వామివారికి మొక్కుకొని పిల్లాపాపలకు అందరికీ మంచి జరగాలని పాడిపంటలు బాగుండాలని దేవుని ప్రార్థించుకున్నారు

# మండల ప్రజావాణిలో 4 ఫిర్యాదులు

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, సెప్టెంబర్ 7:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం, సెప్టెంబర్ 7, నిర్వహించిన మండల ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి నాలుగు ఫిర్యాదులు వచ్చినట్లు మండల ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు వివిధ సమస్యలపై అధికారులను కలిసి తమ ఫిర్యాదులను సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించి, ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు. ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖలకు చెందిన 15 మంది అధికారులు పాల్గొన్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి మంచి వేదికగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

# సాంకేతిక సమస్యలను అధిగమించి రెండు రోజుల్లో యూరియా పంపిణీ:



**ఇందల్వాయి, సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యాప్‌లో తలెత్తిన సాంకేతిక లోపాల వల్ల రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రెండు రోజుల్లో ప్రతీ రైతుకూ యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నామని డిసిసి వైస్ ప్రెసిడెంట్ ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ తారాచంద్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. గతంలో రాష్ట్ర స్థాయిలో ఉన్న యాప్ ద్వారా మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఆన్‌లైన్‌లో యూరియా మరియు ఇతర ఎరువులను పంపిణీ చేసేవారు. అయితే, కేంద్ర ప్రభుత్వం కొత్తగా అందుబాటులోకి తెచ్చిన యాప్‌లో అన్ని రకాల ఎరువులను పొందే వెసులుబాటు కల్పించినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా ఇందల్వాయి మండలంలోని తిర్మన్ పల్లి గ్రామం రాంపూర్ సొసైటీ పరిధిలోకి వస్తుంది. అయితే కొత్త యాప్‌లో మ్యాపింగ్ లోపం వల్ల ఈ గ్రామం డిచ్పల్లి మండలం పరిధిలో చూపిస్తోంది. ఇలాంటి సమస్యలు జిల్లాలోని కొన్ని ఇతర గ్రామాల్లో కూడా నమోదు అయ్యాయి. ఈ సాంకేతిక సమస్యల వల్ల ఏ ఒక్క రైతుకూ ఎరువుల కొరత రాకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అధికారులు వివరించారు. మండలాల పరిధిని సరిచేసి, రాబోయే రెండు రోజుల్లో ప్రతి రైతుకూ పూర్తిస్థాయిలో యూరియా అందుబాటులోకి తెస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతల కిషన్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాలకృష్ణ, ఉప సర్పంచ్ రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో ఉద్రిక్తత..

-మొదటిపేజీ తరువాయి

అక్కడికి చేరుకుని నిర్మాణానికి అనుమతులు లేనందున పనులు నిలిపివేయాలని సూచించారు. దీంతో కొంతసేపు నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

అయితే రాత్రికి రాత్రే జెండా గద్దె నిర్మాణానికి ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని రాత్రంతా పరిస్థితిని పర్యవేక్షించారు.

**పూజల సందర్భంగా ఉద్రిక్తత**

ఉదయం నిర్మించిన గద్దె వద్ద బంజారా వర్గం పూజలు నిర్వహించేందుకు ప్రయత్నించడంతో గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని, అనంతరం తోపులాటకు దారితీసింది. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.

**అధికారుల జోక్యంతో చర్చలకు అంగీకారం**

పరిస్థితిని ప్రత్యేకంగా పర్యవేక్షించిన సీఐ బిక్షపతి, సిరికొండ తహసీల్దార్ రవీందర్ రావు, ఎస్ఐ రామకృష్ణ గ్రామంలో పరిస్థితులను సమీక్షించారు. అనంతరం ఇరువర్గాలతో చర్చలు జరిపి, సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అధికారుల సూచనల మేరకు ఇరువర్గాలు సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు అంగీకరించాయి. ఈ మేరకు శుక్రవారం ఇరువర్గాలతో మరోసారి చర్చలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రస్తుతం గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ప్రజావాణికి 12 దరఖాస్తులు




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ), సెప్టెంబర్ 7:** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 12 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో అనంతరావు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన 6, గ్రామపంచాయతీకి 2, ఆర్అండ్‌బీ శాఖకు 1, వ్యవసాయ శాఖకు 1, సీపీఓ టౌన్ ప్లానింగ్‌కు 1, అప్లికేషన్ ఎక్స్చేంజ్‌కు సంబంధించిన 1 దరఖాస్తు ఉన్నట్లు ఎంపీడీవో వివరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత జిల్లా కార్యాలయాలకు పంపించి, వాటిపై త్వరగా సమాధానాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో అనంతరావు తెలిపారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు 'ఛలో అసెంబ్లీ'

**ఏర్గట్ల మండలంలో బీజేపీ కార్యకర్తల అరెస్టులు**



**ప్రజాజ్యోతి 'ఏర్గట్ల , సెప్టెంబర్ 7:** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఛలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఎర్గట్ల మండలంలోని బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన సుమారు ?15,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర నాయకత్వం 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన ఎర్గట్ల మండల బీజేపీ కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారని నాయకులు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఫీజు రీయిం బర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు వెళ్తున్న తమ పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడం సరికాదని బిజెపి నాయకులు నారాయణరెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులు అన్నారు.

# హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.

**ముప్కాల్ మండల ప్రజావాణిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రాల అందజేత**



**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 7** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేస్తామని ప్రకటించి, ప్రస్తుతం 1000 రోజులు పూర్తవుతున్నా హామీలను నెరవేర్చడంలో విఫలమై ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి ఆరోపించారు.బాల్కొండ శాసనసభ్యులు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ముప్కాల్ మండల ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ, వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి, సీనియర్ నాయకుడు సామ వెంకట్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 5 లక్షల విలువ చేసే ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం కేంద్రంలోని నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామానికి చెందిన సంగెం నిక్లేష్ అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.5 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో రూ.5లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధితులకు ఎమ్మెల్యే హైదరాబాద్ లోని తన నివాసంలో సోమవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ఆక్రమణల నుండి బీడీ కార్మికుల ప్లాట్లను కాపాడాలి



**ఇందల్వాయి,సెప్టెంబర్ 07,(ప్రజా జ్యోతి):** ఇందల్వాయి గ్రామ పంచాయతీ పరిధిలో బీడీ కార్మికులకు కేటాయించిన ప్లాట్లలో రోడ్లు ఆక్రమణకు గురవుతున్నాయని, అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక నివాసి గొల్ల సాయిలు కోరారు. ఈ మేరకు ఆయన ఇందల్వాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి , మరియు నిజామాబాద్ జిల్లా ఆర్డీఓ గార్లకు వినతిపత్రం సమర్పించారు. గత 25 సంవత్సరాల క్రితం వీకర్ సెక్షన్ కింద బీడీ కార్మికులకు 144 గజాల చొప్పున ప్లాట్లను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అయితే, కొంతమంది వ్యక్తులు రోడ్లను ఆక్రమించుకుని ఇళ్లను నిర్మించడంతో పాటు, మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్లు వెళ్లిన దారిని కూడా ఆక్రమించారని ఆరోపించారు. ముని రాజన్న మరికొందరు కలిసి రోడ్డుకు ఆనుకుని మొక్కలు నాటడం, కూరగాయలు పెంచడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. కనీసం నడవడానికి కూడా దారి లేకుండా ఆక్రమణలు చేపట్టారని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వాస్తవాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ ఆక్రమణల బారిన పడకుండా బీడీ కార్మికుల ప్లాట్లకు వెళ్లే రహదారులను కాపాడాలని ఈ సందర్భంగా స్థానికులు అధికారులను కోరారు.

# విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ

**సర్పంచ్ అరిగె ధర్మతేజ చేతుల మీదుగా అందజేత**





**బీర్కూర్, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఏకరూప దుస్తులను సోమవారం గ్రామ సర్పంచ్ అరిగె ధర్మతేజ పంపిణీ చేశారు. విద్యార్థులకు దుస్తులను స్వయంగా అందజేసి, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరిగె ధర్మతేజ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు అందించడం ద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకన్న, ఉప సర్పంచ్ పరమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనామలీస్, అన్ మ్యాపింగ్ జాబితాలో నోటీసులు నమోదు

**రాష్ట్ర ప్రధానఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి**

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి)** ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా అనామలీస్, అన్ మ్యాపింగ్ జాబితాలో నోటీసులు జనరేట్ అయిన వారికి నోటీసులు అందజేత, హియరింగ్ నిర్వహణ, ఆమోదించిన దరఖాస్తుల పై రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అనామలీస్, అన్ మ్యాపింగ్ జాబితాలో నోటీసులు నమోదు అయిన వాటిని సంబంధిత ఓటర్లకు అందజేసే ప్రక్రియ వేగవంతం చేయాలని సి. ఈ. ఒ ఆదేశించారు. నోటీసులు అందుకున్న వారికి హియరింగ్ జరిపి వారు ఇచ్చిన డాక్యు మెంట్లను బి. ఎల్ ఒ ల ద్వారా అప్లోడ్ చేసిన అనంతరం డాటా ఎంట్రీ చేయించే ప్రక్రియ సైతం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లొ పాల్గొన్న జిల్లా అడిషనల్





**కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ....!**

జిల్లాలో సర్ నోటీసులు సంబంధిత ఓటర్లకు అందజేస్తూ హియరింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఈ కార్యక్రమం జరుగుతుంది తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, శిక్షణ కలెక్టర్ రవితేజ, సూపరింటెండెంట్ రాజేశ్వర్, తాసిల్దార్ హిమబిందు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు వి. సి.లొ పాల్గొన్నారు.

# డోంగ్లీ మండలంలో పలు గ్రామాల్లో వీధి కుక్కల స్వైర విహారం..భయాందోళనలో గ్రామ ప్రజలు



పలు గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పేరుగుతుంది





**డోంగ్లి సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి)** గుంపులుగా తిరుగుతూ దాడులు కామరెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని పలు గ్రామాలలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా 8 నుంచి 10 కుక్కలు గుంపులుగా తిరుగుతూ చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారుల పై దాడులకు తెగబడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికే పలువురిపై దాడి చేసి గాయపరిచిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. మనుషులపైనే కాకుండా పశువులు, కోళ్లు, మూగజీవాల పై నా దాడులు చేస్తుండటంతో రైతులు, పశుపోషకులు ఆందోళన చెందుతున్నారు.

**పాఠశాలలు, అంగన్వాడీల వద్ద హడల్ లిలిలి**

మండల కేంద్రంలోని ప్రధాన రహదారి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దముందు పాఠశాల వద్ద, అంగన్వాడీ కేంద్రాల వద్ద కుక్కలు పొంచి ఉండటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఒంటరిగా పంపేందుకు జంకుతున్నారు. విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బడికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమస్యపై పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కలకు వెంటనే కుటుంబ నియంత్రణ (సాదీజ) ఆపరేషన్లు, రేబిస్ నిరోధక టీకాలు వేయించాలని, వ్యాధులతో బాధపడుతున్న కుక్కలను గుర్తించి వేరుచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డోంగ్లీ మండలం పలు గ్రామశీ నుంచి వీధి కుక్కల బెడదను శాశ్వతంగా నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు

## కాశీ విశ్వేశ్వర స్వామి రాజరాజేశ్వర స్వామి ప్రత్యేక పూజలు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** గొల్లపల్లి గ్రామంలో శ్రావణమాస చివరి సోమవారం శివునికి ప్రత్యేక పూజలు కాశీ విశ్వేశ్వర స్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ భజన మండలి భక్తులు పాలకవర్గం, వీడేసి ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే గ్రామ అక్క చెల్లెళ్లు అందరు ప్రతి ఒక్కరు శివ నామాన్ని స్మరిస్తూ శివునికి టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. తదుపరి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అలాగే శివాలయం టెంపుల్ నుండి శివుని పల్లకిలో ఊరేగింపు చేయడం జరిగింది. హనుమాన్ టెంపుల్ వరకు పల్లకి సేవా చేయడం జరిగింది. ఇందులో గ్రామ పెద్దలు అక్కలు చెల్లెలు ప్రతి ఒక్కరూ పాల్గొనడం జరిగింది.

## బీర్కూర్‌లో ప్రజావాణికి నాలుగు వినతులు

**సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ప్రజల విజ్ఞప్తి**



**బీర్కూర్, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి నాలుగు వినతులు అందాయి. వివిధ సమస్యలతో మండలంలోని పలువురు ప్రజలు ప్రజావాణికి హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను అధికారులకు వివరించి, వాటికి సత్వర పరిష్కారం చూపాలని కోరారు. వ్యక్తిగతంగా, కుటుంబపరంగా ఎదురవుతున్న సమస్యలతో పాటు వివిధ శాఖలకు సంబంధించిన అంశాలపై వినతులను సమర్పించినట్లు తెలిసింది. ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించి, ఆయా సమస్యల వివరాలను నమోదు చేసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనిధి, తహసీల్దార్ సహా పలువురు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## షెడ్డు నిర్మాణానికి భూమిపూజ



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -7(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపాల్ లోని ఒకటో వార్డులో ఐదు లక్షల ఎస్. డి.యాఫ్ నిధులతో షెడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ భూమి పూజా చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో ఒకటవ వార్డులో ఇచ్చిన హామీ ప్రకారం షెడ్ నిర్మాణం విషయం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే ఎమ్మెల్యే స్పందించి షెడ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈరోజు భూమిపూజ నిర్వహిమని చైర్మెన్ అన్నారునాణ్యతతో కూడుకున్న పనులతో ఇట్టి షెడ్ నిర్మాణం చేయాలని కాంట్రాక్టరుకు చూసించారు ఒకటవ వార్డు సభ్యులు ఎమ్మెల్యేకు, చైర్మన్ కు, వార్డు కౌన్సలర్ కు కృతజ్ఞతలు తెల్పారు. ఈ కారిక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ గాదె తిరుపతి నాయకులు. శంకర్, చంద్రయ్యా, శ్యాం , ప్యాలాల రాములు వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలన్నీ అమలు చేయాలి..

**బీఆర్ఎస్ మండల నాయకుల డిమాండ్**
**కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలన్నీ అమలు చేయాలి**
**ఆరు గ్యారంటీలు.. 13 డిక్లరేషన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి**
**కామారెడ్డి ప్రజావాణిలో బీఆర్ఎస్ మండల నాయకుల ఫిర్యాదు**
**ఎమ్మెల్యేల అరెస్టులకు నిరసనగా దేవున్‌పల్లిలో భారీ ధర్నా**
**ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని నాయకుల హెచ్చరిక**





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కామారెడ్డి మండల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ సోమవారం కామారెడ్డి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేసి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరుగుతోందని వారు ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓటు వేసి అధికారంలోకి తీసుకొచ్చారని, ఇప్పుడు అదే ప్రజలు తమకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎటువంటి షరతులు లేకుండా పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా వివిధ వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 13 డిక్లరేషన్లను కూడా అమలు చేయాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 420 హామీలను అమలు చేసే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**హామీలు అమలు చేయకపోతే ప్రజలే ప్రశ్నిస్తారు**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడడం సరికాదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హామీల అమలులో నిర్లక్ష్యం చేస్తే ప్రజలే ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, విద్యార్థులు, పేదలు ఇలా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేయాలని, పెండింగ్‌లో ఉన్న హామీలన్నింటినీ దశలవారీగా కాకుండా త్వరితగతిన అమలు చేయాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నాయకులు తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

**ఎమ్మెల్యేల అరెస్టులకు నిరసనగా ధర్నా**

ప్రజావాణి కార్యక్రమం అనంతరం కామారెడ్డి పట్టణంలోని దేవున్‌పల్లి భగత్‌సింగ్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల అరెస్టులకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజాప్రతినిధులకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం వారి బాధ్యత అని పేర్కొన్నారు. అలాంటి ప్రజాప్రతినిధులపై అరెస్టులు, ఇతర చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆరోపించారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల కోసం ప్రశ్నించే వారిని అణిచివేసే ప్రయత్నాలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఎమ్మెల్యేల అరెస్టులను వెంటనే ఖండిస్తూ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు, ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రైతుల ఇబ్బందులు, యువత ఉపాధి సమస్యలు, మహిళలకు సంబంధించిన హామీలు, పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని, అవసరమైతే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడెం బాలరాజు, జి. గోపిగౌడ్, పాత హన్మాండ్లు, అంజల్ రెడ్డి, అనిల్ రెడ్డి, కొట్టూరి జగదీశ్వర్, అడపా శ్యామ్, రేకులపల్లి పద్మ, కోటాలపల్లి శ్యామ్, , కమ్మరి లక్ష్మీనారాయణ, గుంటికాడి ప్రవీణ్, నర్సింలు, అభి, హరీష్ రెడ్డి, జీవన్ రెడ్డి, సాయిలు, ప్రశాంత్ గౌడ్, మనోజ్, గణేష్ గౌడ్, సాగర్ గౌడ్, శంకర్, చందపాషా తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో పాటు దేవున్‌పల్లి భగత్‌సింగ్ చౌరస్తా వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ప్రభుత్వ హామీల అమలుపై తమ నిరసనను వ్యక్తం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గర్గుల్ ఉన్నత పాఠశాలలో 284 మంది విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

**విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, డీసీసీ సెక్రటరీ రవితేజ గౌడ్**







**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ చదువులో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, డీసీసీ సెక్రటరీ రవితేజ గౌడ్ అన్నారు. కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామ ఉన్నత పాఠశాలలో సోమవారం 284 మంది విద్యార్థులకు ఒక జత చొప్పున పాఠశాల యూనిఫాంలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, డీసీసీ సెక్రటరీ రవితేజ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఎల్లయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనిఫాంలను అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు ఉచితంగా పాఠశాల యూనిఫాంలను అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన అలవర్చుకోవాలని సూచించారు. ప్రతిరోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా వినాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు, ఉన్నత స్థానం సాధించవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారిని ప్రతిరోజూ పాఠశాలకు పంపించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. యూనిఫాంల పంపిణీ కార్యక్రమం విద్యార్థుల్లో ఎంతో ఆనందాన్ని నింపింది. ఒకే రకమైన యూనిఫాంలో విద్యార్థులు పాఠశాలకు హాజరు కావడం ద్వారా వారిలో క్రమశిక్షణతో పాటు సమానత్వ భావన పెంపొందుతుందని పలువురు పేర్కొన్నారు. పాఠశాల వాతావరణంలో ఐక్యతను పెంపొందించడంలో యూనిఫాంలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సభ్యులు రవికిరణ్, శ్రీదేవి, సుష్మిత, ఏపీఎం శ్రీనివాస్, సీసీ గంగారెడ్డి, వీవోఏలు రూప, హారిక, సీఆర్పీ రాములు యాదవ్‌తో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.

## రామకృష్ణకు రవీంద్ర భారతిలో 'భారత్ గురు రత్న' అవార్డు ప్రధానం

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి**

**వినూత్న బోధనతో విద్యార్థుల వికాసానికి విశిష్ట సేవలు**

**జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న చిన్న మల్లారెడ్డి ఉపాధ్యాయుడు విజయగిరి రామకృష్ణ**




**కామారెడ్డి, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** విద్యార్థి వికాసమే ధ్యేయంగా వినూత్న బోధనా పద్ధతులను అవలంబిస్తూ, గణిత విద్యను విద్యార్థులకు సులభతరం చేస్తూ విశిష్ట సేవలందిస్తున్న చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు విజయగిరి రామకృష్ణకు ప్రతిష్ఠాత్మకమైన 'భారత్ గురు రత్న అవార్డు--2026' లభించింది. జాతీయ స్థాయిలో ఈ అరుదైన పురస్కారం అందుకోవడంతో కామారెడ్డి జిల్లా విద్యారంగంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక రవీంద్రభారతిలో జాతీయ స్థాయి అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో మంత్రి గౌరవనీయులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్, శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ చేతుల మీదుగా గణిత ఉపాధ్యాయులు విజయగిరి రామకృష్ణ లి'భారత్ గురు రత్న అవార్డు--2026'లిను అందుకున్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అవార్డు అందుకోవడం తనకు ఎంతో గర్వకారణమని రామకృష్ణ పేర్కొన్నారు. వినూత్న బోధనతో గణితంపై ఆసక్తిగణిత శాస్త్రం అంటే క్లిష్టమైన అంశమనే భావనను తొలగించి, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా కృత్యాధారిత, అనుభవపూర్వక బోధనా పద్ధతులను విజయగిరి రామకృష్ణ అవలంబిస్తున్నారు. ముఖ్యంగా వేదగణితంలోని సులభమైన పద్ధతులను ఉపయోగిస్తూ విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి, అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులలో ఆలోచనా శక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గణితాన్ని కేవలం ఒక సబ్జెక్టుగా కాకుండా, నిత్య జీవితంలో ఉపయోగపడే విజ్ఞానంగా విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తూ వారి ప్రతిభను వెలికితీస్తున్నారు. పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణవిద్యార్థులను భవిష్యత్తు పోటీ ప్రపంచానికి సిద్ధం చేయడంలోనూ రామకృష్ణ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. జాతీయ ప్రతిభా పురస్కారాలు, ఒలింపియాడ్ వంటి వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించాలనే లక్ష్యంతో వారికి నాణ్యమైన శిక్షణ అందించడం అభినందనీయమని పలువురు విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

### ఉపాధ్యాయులకు మార్గదర్శకుడిగా సేవలు

విజయగిరి రామకృష్ణ ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు బోధించడమే కాకుండా జిల్లా రిసోర్స్ పర్సన్‌గా కూడా సేవలందిస్తున్నారు. ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటూ తన బోధనా అనుభవాలను, వినూత్న పద్ధతులను ఇతర ఉపాధ్యాయులతో పంచుకుంటున్నారు. తద్వారా విద్యా బోధనలో నాణ్యత పెంపొందించేందుకు తన వంతు కృషి చేస్తున్నారు.

అలాగే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే వివిధ సెమినార్లు, విద్యా సదస్సుల్లో పాల్గొంటూ ఆధునిక బోధనా విధానాలు, విద్యారంగంలో వస్తున్న మార్పులను అధ్యయనం చేస్తున్నారు. వాటిని తన బోధనలో అమలు చేస్తూ విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.

### పాఠశాలకు గర్వకారణం

విజయగిరి రామకృష్ణకు జాతీయ స్థాయి 'భారత్ గురు రత్న అవార్డు--2026' లభించడం చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలకు, కామారెడ్డి జిల్లా విద్యారంగానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఒక ఉపాధ్యాయుడు తన బోధన ద్వారా విద్యార్థుల జీవితాల్లో తీసుకువచ్చే మార్పుకు ఈ పురస్కారం నిదర్శనమని అభిప్రాయపడ్డారు. రామకృష్ణకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాయి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విద్యార్థుల అభివృద్ధికి మరిన్ని సేవలు అందిస్తూ ఉన్నత పురస్కారాలు సాధించాలని ఆకాంక్షించారు.

## లింగయ్యపల్లి పాఠశాలలో వైభవంగా సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ

**విద్యార్థుల్లో జ్ఞానం, సంస్కారం, నైతిక విలువలు పెంపొందాలనే లక్ష్యంతో కార్యక్రమం**



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో జ్ఞాన వికాసంతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందాలనే ఉద్దేశంతో కామారెడ్డి మండలం లింగయ్యపల్లి గ్రామంలోని పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యకు, విజ్ఞానానికి అధిదేవతగా భావించే సరస్వతి దేవి విగ్రహాన్ని పాఠశాల ఆవరణలో ప్రతిష్ఠించడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజయ్య, గ్రామ సెక్రెటరీ నవనీత పాల్గొన్నారు. సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని సరస్వతి దేవిని ప్రార్థించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా మంచి సంస్కారం, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. సరస్వతి దేవి ఆశీస్సులతో ప్రతి విద్యార్థి విద్యారంగంలో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నేటి విద్యార్థులే రేపటి సమాజానికి మార్గదర్శకులని, అందుకే చిన్ననాటి నుంచే మంచి అలవాట్లు, ఉన్నత ఆశయాలు పెంపొందించుకోవాలని తెలిపారు. పాఠశాలలు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే దేవాలయాల వంటివని, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేయడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందించవచ్చని పేర్కొన్నారు.ఐగ్రామ సెక్రెటరీ నవనీత మాట్లాడుతూ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమశిక్షణతో చదువుకుని తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారికి మంచి విలువలను నేర్పించడం కూడా అవసరమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ జరగడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. సరస్వతి దేవిని జ్ఞానానికి ప్రతీకగా భావిస్తూ విద్యార్థులు నిరంతరం విద్యాభ్యాసంలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల బాధ్యత అని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక బాధ్యతలపై కూడా అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. మంచి విద్యతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని కూడా పెంపొందించుకున్నప్పుడే జీవితంలో విజయవంతం కావచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. పిల్లలు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై మంచి విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. లింగయ్యపల్లి గ్రామ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు. జ్ఞానానికి ప్రతీకగా నిలిచే సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులంతా విద్యారంగంలో ఉన్నత విజయాలు సాధించి, గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.

## ప్రజావాణికి ఒకే ఒక దరఖాస్తు

**రెవెన్యూ సమస్యపై వినతి స్వీకరణ**

**ప్రజావాణి కార్యక్రమంలో ఒకే ఒక దరఖాస్తు**






**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఒకే ఒక దరఖాస్తు అందింది. అందిన దరఖాస్తు రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యపై ఉండటంతో సంబంధిత అధికారులు దరఖాస్తును స్వీకరించి పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలు తమకు ఎదురవుతున్న వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి మండల ఎంపీడీవో హెప్సీబా రాణి మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండల ఎంపీడీవో హెప్సీబా రాణి, ఎంపీవో, కామారెడ్డి తహసీల్దార్ హేమ బిందు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తును సంబంధిత రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యలు, వినతులను తీసుకువచ్చి అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

## గౌరారంలో ఎస్‌హెచ్‌జీ మహిళా సమైక్య భవనానికి భూమి పూజ



**గాంధారి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం గౌరారం గ్రామంలో ఎస్‌హెచ్‌జీ మహిళా సమైక్య భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడేలా నిర్మించనున్న ఈ భవనం స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు. మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి, సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలు కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఒకే వేదికపై పలు కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం ఈ భవనం ద్వారా కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఏఎంసీ చైర్మన్ బండారి పరమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ దాసరి శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు కమ్మరి సంగమేష్, గుండె ప్రవీణ్‌గౌడ్, సర్పంచ్ సువర్ణ--అనిల్, ఉపసర్పంచ్ కృష్ణమూర్తి, పంచాయతీరాజ్ డీఈ, ఏఈ, సీసీ రమేష్, మహిళా అధ్యక్షురాలు, మహిళా సభ్యులు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెల్దే లక్ష్మణ్, యూత్ అధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. గౌరారం గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసుల అందజేత, హియరింగ్ వేగవంతం చేయాలి

**గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ఆదేశం**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా అనామలీస్, అన్‌మ్యాపింగ్ జాబితాల్లో నోటీసులు జనరేట్ అయిన ఓటర్లకు సకాలంలో నోటీసులు అందజేసి, వారి హియరింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలను పరిశీలించి, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి అంశాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అనామలీస్, అన్‌మ్యాపింగ్ జాబితాల్లో నోటీసులు నమోదు అయిన ప్రతి ఓటరును గుర్తించి, వారికి వ్యక్తిగతంగా నోటీసులు అందజేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సర్పంచ్ తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు నిర్ణీత సమయంలో హియరింగ్ నిర్వహించి, వారి వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలు, అవసరమైన డాక్యుమెంట్లను స్వీకరించాలని సూచించారు. హియరింగ్ సందర్భంగా ఓటర్లు సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) వాటిని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సంబంధిత వివరాల డాటా ఎంట్రీతో పాటు ఆమోదానికి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని అడప శ్యామ్ సూచించారు. నోటీసులు జారీ అయిన ప్రతి ఓటరుకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, హియరింగ్‌కు హాజరయ్యే వారికి అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల వివరాల పరిశీలన, నోటీసుల అందజేత, హియరింగ్, పత్రాల పరిశీలన, బీఎల్‌వోల ద్వారా డాక్యుమెంట్ల అప్లోడింగ్, డాటా ఎంట్రీ తదితర అన్ని ప్రక్రియలను సక్రమంగా పూర్తి చేయడం ద్వారా ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా, కచ్చితత్వంతో రూపొందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత ఓటర్లకు నోటీసులు అందజేస్తూ, వారి హియరింగ్‌ను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, జీపీవో బలరాం, బీఎల్‌వోలు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలు నేడు

**కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహణ**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** కేలో ఇండియా ఖో-ఖో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్లను ఎంపిక చేసేందుకు జిల్లా స్థాయి ఖో-ఖో ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఎంపిక పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలోని అర్హత కలిగిన బాలబాలికలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. ఈ ఎంపిక పోటీలు సెప్టెంబర్ 8, 2026న కామారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సి ఓ ఏ ఎస్) మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటల లోపే మైదానానికి చేరుకుని రిపోర్ట్ చేయాలని నిర్వాహకులు సూచించారు. నిర్ణీత సమయానికి హాజరుకాని క్రీడాకారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ముందుగానే మైదానానికి చేరుకోవాలని తెలిపారు. 2008 జనవరి 1న లేదా ఆ తర్వాత జన్మించిన బాలురు, బాలికలు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది బాలురు, 12 మంది బాలికలను ఎంపిక చేసి కేలో ఇండియా ఖో-ఖో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున పంపనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతిష్టను నిలబెట్టేలా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు బాలురకు సెప్టెంబర్ 16న, బాలికలకు సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లోని సరోరీనగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే అర్హత కలిగిన క్రీడాకారులు తమ వయస్సు నిర్ధారణకు సంబంధించిన ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికేట్ లేదా ఎస్ఎస్‌సీ మార్కుల మెమో వంటి సంబంధిత ధృవపత్రాల ఒరిజినల్స్‌ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఖో-ఖో క్రీడలో ప్రతిభ కలిగిన గ్రామీణ, పట్టణ ప్రాంతాల బాలబాలికలకు రాష్ట్రస్థాయికి చేరుకునేందుకు ఈ ఎంపిక పోటీలు మంచి అవకాశంగా నిలుస్తాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా జట్టులో స్థానం సంపాదించాలని నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కోరారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 'ఆగమన్' కార్యక్రమాలకు అనుమతి లేదు -- పోలీసులు

**వినాయక విగ్రహాల రాక, ప్రతిష్టాపన, నిమజ్జన సమయంలో డీజేలకు పూర్తి నిషేధం**

**గణేష్ ఉత్సవ కమిటీలు, పట్టణ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు కామారెడ్డి పట్టణ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ ప్రజలకు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులకు పోలీసులు పలు ముఖ్యమైన సూచనలు, విజ్ఞప్తులు చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను తీసుకువచ్చే సమయంలో కొందరు నిర్వాహకులు కొత్తగా 'ఆగమన్' పేరుతో కార్యక్రమాలు నిర్వహించేందుకు పోలీసుల అనుమతి కోరుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అయితే కామారెడ్డి పట్టణంలో వినాయక విగ్రహాల రాక సందర్భంగా నిర్వహించదలచిన ఈ 'ఆగమన్' కార్యక్రమాలకు ఎటువంటి అనుమతులు లేవని పోలీసులు స్పష్టం చేశారు. అందువల్ల కామారెడ్డి పట్టణ ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు ఎవరూ కూడా 'ఆగమన్' పేరుతో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రజా శాంతి, భద్రతకు విఘాతం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అదేవిధంగా గణేష్ విగ్రహాలను తీసుకువచ్చే సమయంలో, విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా, ప్రతిష్టించిన అనంతరం నిర్వహించే కార్యక్రమాల్లో, అలాగే నిమజ్జన సమయంలో కూడా డీజేలను వినియోగించడం పూర్తిగా నిషేధించబడిందని పోలీసులు స్పష్టం చేశారు. ఎవరూ కూడా డీజేలు ఏర్పాటు చేయకూడదని, నిషేధాజ్ఞలను ఉల్లంఘించకుండా పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసులు సూచించారు. ఎటువంటి అనుమతులు లేని కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ, నిబంధనలకు అనుగుణంగా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. కామారెడ్డి పట్టణ ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులందరూ ఈ విషయాన్ని గమనించి, 'ఆగమన్' కార్యక్రమాలను నిర్వహించకుండా, డీజేలను వినియోగించకుండా పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని పోలీసులు కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కామారెడ్డి పట్టణ ప్రజలకు విస్తృతంగా తెలియజేయడంలో భాగంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా ప్రజలకు ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాజరాజేశ్వర స్వామికి దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -7(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలం వెల్లుట్లపేట గ్రామంలో శ్రీ శనంగిపల్లి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో చివరి శ్రావణ సోమవారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా , మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఆలయాన్ని సందర్శించి శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులు పొందారు. మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని, ఆ పరమశివుని ఆశీస్సులు ఎల్లారెడ్డి మండల ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ వినోద రాజా గౌడ్, ఉపసర్పంచ్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 14 ఫిర్యాదులు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి )** రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 14 ఫిర్యాదుల దరఖాస్తులు స్వీకరించబడినవి అని ఆర్డీఓ ప్రభాకర్ అన్నారు. వాటిలో పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించినవి 01, రెవెన్యూ శాఖకు సంబంధించినవి 01, ఇతర శాఖలకు సంబంధించినవి 12 దరఖాస్తులు ఉన్నాయన్నారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారు.





## ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసుల అందజేత, హియరింగ్ వేగవంతం చేయాలి

**గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ఆదేశం**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా అనామలీస్, అన్‌మ్యాపింగ్ జాబితాల్లో నోటీసులు జనరేట్ అయిన ఓటర్లకు సకాలంలో నోటీసులు అందజేసి, వారి హియరింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలను పరిశీలించి, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి అంశాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అనామలీస్, అన్‌మ్యాపింగ్ జాబితాల్లో నోటీసులు నమోదు అయిన ప్రతి ఓటరును గుర్తించి, వారికి వ్యక్తిగతంగా నోటీసులు అందజేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సర్పంచ్ తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు నిర్ణీత సమయంలో హియరింగ్ నిర్వహించి, వారి వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలు, అవసరమైన డాక్యుమెంట్లను స్వీకరించాలని సూచించారు. హియరింగ్ సందర్భంగా ఓటర్లు సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) వాటిని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సంబంధిత వివరాల డాటా ఎంట్రీతో పాటు ఆమోదానికి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని అడప శ్యామ్ సూచించారు. నోటీసులు జారీ అయిన ప్రతి ఓటరుకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, హియరింగ్‌కు హాజరయ్యే వారికి అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల వివరాల పరిశీలన, నోటీసుల అందజేత, హియరింగ్, పత్రాల పరిశీలన, బీఎల్‌వోల ద్వారా డాక్యుమెంట్ల అప్లోడింగ్, డాటా ఎంట్రీ తదితర అన్ని ప్రక్రియలను సక్రమంగా పూర్తి చేయడం ద్వారా ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా, కచ్చితత్వంతో రూపొందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత ఓటర్లకు నోటీసులు అందజేస్తూ, వారి హియరింగ్‌ను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, జీపీవో బలరాం, బీఎల్‌వోలు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి భక్తజనంతో శివాలయాలు కిటకిట





**గాంధారి, సెప్టెంబరు07(ప్రజాజ్యోతి )** శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా గాంధారి మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పోతంగల్ కలాన్ శివారు అటవీ ప్రాంతంలో వెలసిన బుగ్గ రామేశ్వరుడి దర్శనం కోసం సితాయిపల్లి గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాదయాత్రగా తరలివెళ్లారు. మార్గమధ్యంలో మరాఠీ భజనలు, శివనామస్మరణ చేస్తూ భక్తిశ్రద్ధలతో ముందుకు సాగారు. ప్రత్యేక పర్వదినాన్ని పురస్కరించుకుని బుగ్గ రామేశ్వర ఆలయం భక్తులతో జనసంద్రంగా మారింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా గాంధారి మండల కేంద్రంలోని భోగేశ్వర ఆలయం, గుడిమేట్ గ్రామంలోని శివాలయాలు సైతం భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ చివరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని శివలింగాన్ని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి.

## రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే




**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలం వెల్లుట్లపేట గ్రామ శివారులోని శేనంగిపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి జాతర మహోత్సవం శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా అత్యంత వైభవంగా జరిగింది. ఈ జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వెల్లుట్లపేట, శేనంగిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -7(ప్రజా జ్యోతి )** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయినా ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎల్లారెడ్డి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఆర్డీఓ ప్రభాకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ మాజీ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు రూ.4000 పింఛన్ ఇస్తామని, దివ్యాంగులకు రూ.6000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అలాగే ప్రతి గృహిణికి నెలకు రూ.2500, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం, మేజర్ అయిన ప్రతి విద్యార్థినికి స్కూటీలు ఇస్తామని ఇలా 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కి, ఇప్పుడు హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఎగుల నర్సింలు, శ్రవణ్, గోపాల్, రవి, సాయిలు, పృథ్వీరాజ్, వాహబ్, రవి, బబ్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

# పర్యావరణ పరిరక్షణకు గర్గుల్ యువజన సంఘాల మహత్తర నిర్ణయం

**గ్రామంలో మట్టి వినాయక విగ్రహాలనే ఏర్పాటు చేయాలని ఏకగ్రీవ తీర్మానం**

**అన్ని యువజన సంఘాలు ఒక్కటై తీసుకున్న నిర్ణయంపై గ్రామ పెద్దల హర్షం**

**గర్గుల్ గ్రామానికి మంచి పేరు తీసుకురావడమే లక్ష్యమంటున్న యువత**





**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలనే సంకల్పంతో గర్గుల్ గ్రామంలోని అన్ని యువజన సంఘాలు ఒక్కటై మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేయాలని నిర్ణయించడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా వేడుకలను నిర్వహించాలనే ఉద్దేశంతో గ్రామంలోని పలు యువజన సంఘాల సభ్యులు, అధ్యక్షులు ప్రత్యేకంగా సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు.

గర్గుల్ గ్రామంలో నిర్వహించిన ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి, యువత బాధ్యత, పర్యావరణహిత వినాయక ఉత్సవాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం పర్యావరణ కాలుష్యం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని యువజన సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

ముఖ్యంగా వినాయక నవరాత్రి ఉత్సవాల సమయంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, కుంటలు, వాగులు, ఇతర నీటి వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని సమావేశంలో చర్చించారు. దీనివల్ల జలచరాలు, పర్యావరణం, ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గర్గుల్ గ్రామంలో ఈసారి పర్యావరణహితంగా మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేయాలని అన్ని యువజన సంఘాలు ఏకగ్రీవంగా నిర్ణయించాయి.

**యువత ఐక్యతకు నిదర్శనం**

గ్రామంలో ఉన్న అన్ని యువజన సంఘాలు ఎలాంటి విభేదాలకు తావులేకుండా పర్యావరణ పరిరక్షణ అనే మంచి ఉద్దేశంతో ఒక్కటై సమావేశం ఏర్పాటు చేసుకోవడం గ్రామ యువత ఐక్యతకు నిదర్శనమని గ్రామ పెద్దలు తెలిపారు. సాధారణంగా పండుగల సందర్భంగా వివిధ సంఘాలు తమ తమ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ఈసారి మాత్రం పర్యావరణాన్ని కాపాడాలనే ఒకే లక్ష్యంతో అన్ని సంఘాలు కలిసి నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. యువత తలుచుకుంటే గ్రామంలో ఎన్నో మంచి మార్పులు తీసుకురావచ్చని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగితే గ్రామాభివృద్ధిలో యువజన సంఘాల పాత్ర మరింత కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో ఐకమత్యం, సోదరభావం పెంపొందించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని యువతకు సూచించారు.

**గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలి**

గర్గుల్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలనే ఆలోచనతో యువజన సంఘాలు మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషకరమని మాజీ సర్పంచ్ రవితేజ గౌడ్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కేవలం ప్రభుత్వాలు, అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు, యువత కూడా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు.

పండుగలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూనే పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించవచ్చన్నారు. గర్గుల్ యువత తీసుకున్న ఈ నిర్ణయం చుట్టుపక్కల గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

**పర్యావరణహిత ఉత్సవాలకు ప్రజల సహకారం అవసరం**

ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలందరూ యువజన సంఘాలు తీసుకున్న నిర్ణయానికి సహకరించి మట్టి వినాయక విగ్రహాలనే ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రతి కుటుంబం, ప్రతి యువకుడు, ప్రతి వినాయక మండపం నిర్వాహకులు పర్యావరణహిత కార్యక్రమాలను ప్రోత్సహిస్తే గ్రామం పరిశుభ్రంగా, పచ్చగా ఉంటుందని పేర్కొన్నారు. పండుగల సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని కూడా తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా కూడా నీటి వనరులకు ఎలాంటి హాని కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

**భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణం అందిద్దాం**

నేటి యువత తీసుకునే నిర్ణయాలే రేపటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని గ్రామ పెద్దలు అన్నారు. ప్రకృతి, పర్యావరణం, నీటి వనరులను కాపాడుకోవడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. చెట్లు పెంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం వంటి కార్యక్రమాల్లో కూడా యువజన సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు. గర్గుల్ గ్రామంలోని యువజన సంఘాలు ఇప్పటికే పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని, ఇకపై పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించారు.

**యువత నిర్ణయంపై గ్రామ ప్రజల హర్షం**

అన్ని యువజన సంఘాలు కలిసి మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువత మంచి ఆలోచనతో ముందుకు రావడం ద్వారా గ్రామానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. కేవలం పండుగ నిర్వహణకే పరిమితం కాకుండా సమాజం, పర్యావరణం పట్ల బాధ్యతతో యువత వ్యవహరించడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రవితేజ గౌడ్, డైరెక్టర్ కుమార్ గౌడ్, నరసింహులు, స్వామి, రాజేష్, శ్యామ్, కిషోర్, భాను, ప్రశాంత్, గ్రామంలోని అన్ని యువజన సంఘాల అధ్యక్షులు, సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. గర్గుల్ గ్రామంలోని అన్ని యువజన సంఘాలు ఐక్యంగా తీసుకున్న ఈ పర్యావరణహిత నిర్ణయం ఇతర గ్రామాలకు సైతం ఆదర్శంగా నిలవాలని, ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రకృతి పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

# చెస్ పోటీలో చిన్నమల్లారెడ్డి విద్యార్థి ప్రతిభ

**అండర్--15 చెస్ టోర్నమెంట్‌లో తృతీయ స్థానం సాధించిన బి. ఓంకార్**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థి విజయంపై హర్షం**





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** చెస్ క్రీడలో చిన్నమల్లారెడ్డి విద్యార్థి తన ప్రతిభను చాటుకుని పాఠశాలకు, ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడు. సికింద్రాబాద్‌లోని అవర్ సేక్రెడ్ స్పేస్లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన అండర్--15 చెస్ టోర్నమెంట్--2026లో పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, చిన్నమల్లారెడ్డి విద్యార్థి బి. ఓంకార్ తృతీయ స్థానం సాధించి ప్రతిభ కనబరిచాడు.

వివిధ ప్రాంతాల నుంచి పలువురు ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్న ఈ చెస్ పోటీలో ఓంకార్ అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి విజేతల జాబితాలో చోటు దక్కించుకోవడం విశేషం. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఓంకార్ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులతో సైతం ధీటుగా పోటీపడి తన మేధస్సు, ఆట నైపుణ్యంతో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సత్తా**

చెస్ క్రీడలో ఏకాగ్రత, ఓర్పు, వ్యూహాత్మక ఆలోచన ఎంతో ముఖ్యమని, ఈ లక్షణాలను ప్రదర్శిస్తూ ఓంకార్ పోటీలో రాణించాడని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రత్యర్థుల ఎత్తులకు ధీటుగా సమాధానం ఇస్తూ, ప్రతి మ్యాచ్‌లో సమర్థవంతమైన వ్యూహాలను అమలు చేసి ముందుకు సాగాడని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందితే వారు కూడా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అద్భుతమైన విజయాలు సాధించగలరని ఓంకార్ విజయం మరోసారి నిరూపించిందని పాఠశాల ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

**రామకృష్ణ మార్గదర్శకత్వంలో విజయం**

గణిత ఉపాధ్యాయులు విజయగిరి రామకృష్ణ అందించిన మార్గదర్శకత్వం, నిరంతర ప్రోత్సాహంతోనే ఓంకార్ ఈ విజయాన్ని సాధించాడని తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించి, చదువుతో పాటు మేధోపరమైన క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించడం ద్వారా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. చెస్ వంటి మేధోపరమైన క్రీడలు విద్యార్థుల్లో ఏకాగ్రత, నిర్ణయ సామర్థ్యం, సమస్య పరిష్కార నైపుణ్యం, ఓర్పును పెంపొందిస్తాయని రామకృష్ణ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఓంకార్ మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**పతకం, జ్ఞాపిక అందజేత**

పోటీ ముగిసిన అనంతరం అవర్ సేక్రెడ్ స్పేస్ వ్యవస్థాపకులు శ్రీ కందిరవి చేతుల మీదుగా తృతీయ స్థానం సాధించిన ఓంకార్‌కు పతకం, జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పతకం అందుకున్న ఓంకార్ ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత కృషి చేసి ఉన్నత స్థాయి చెస్ పోటీల్లో రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపాడు.

**పాఠశాలకు గర్వకారణం**

విద్యార్థి బి. ఓంకార్ సాధించిన విజయంపై పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాయి రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఓంకార్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీలో ప్రతిభ కనబరచడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయం చిన్నమల్లారెడ్డి పాఠశాలకు గర్వకారణమని, ఇతర విద్యార్థులకు కూడా ఓంకార్ ఆదర్శంగా నిలుస్తాడని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, మేధోపరమైన పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని అన్నారు. భవిష్యత్తులో ఓంకార్ మరింత ఉన్నత స్థాయి చెస్ పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా తన ప్రతిభను చాటుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

**అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు**



**గాంధారి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈకే ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేవైఎం, బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఏపీసీ చైర్మన్



**గాంధారి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని చద్మల్ తండా జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని ఏపీసీ చైర్మన్ మాలి సేవ్-నారాయణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించేలా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భోజన తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినుల్లో సృజనాత్మకత పెంపొందించాలి







**చిన్న మల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా 'పాటల కార్యశాల'**

**విద్యార్థినులు రాసిన ఉత్తమ పాటలను పుస్తక రూపంలో తీసుకురానున్నాం -- ప్రధానోపాధ్యాయురాలు నళిని దేవి**

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీసి, వారి భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యశాలలు ఎంతగానో దోహదపడతాయని మండల విద్యాధికారి (ఎంఈఓ) పేర్కొన్నారు. చిన్న మల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సృజనాత్మక రచనల శిక్షణలో భాగంగా సోమవారం నిర్వహించిన 'పాటల కార్యశాల' కార్యక్రమం విద్యార్థినుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. తెలంగాణ సారస్వత పరిషత్తు, శాంతా వసంత ట్రస్ట్ సంయుక్త సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నళిని దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల విద్యాధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత కాలంలో భాషా వాచకాలు, పాఠ్యపుస్తకాల్లో విద్యార్థుల కోసం వివిధ ప్రక్రియల్లో సృజనాత్మక రచనలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. పరీక్షల్లో కూడా సృజనాత్మక రచనలకు మార్కులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలను చదవడానికే పరిమితం కాకుండా తమలోని ఆలోచనాశక్తి, భావ వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ సూచించారు. ఇలాంటి పాటల రచన, కథా రచన, కవితా రచన వంటి సృజనాత్మక కార్యశాలలు విద్యార్థుల్లో భాషపై పట్టు పెంచడంతో పాటు వారి ఊహాశక్తిని, వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. నిరంతర సాధన ద్వారా మాత్రమే భాషా నైపుణ్యాల్లో మెరుగైన ప్రావీణ్యం సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వి.ఆర్. శర్మ విషయ నిపుణుడిగా పాల్గొని విద్యార్థినులకు పాటల రచనలోని మెళకువలను వివరించారు. ఒక పాటను ఎలా ప్రారంభించాలి, ఎలాంటి అంశాలను ఎంచుకోవాలి, భావాలను పదాల్లోకి ఎలా మార్చాలి, పదాల ఎంపిక, లయ, భావ వ్యక్తీకరణ వంటి అంశాలపై విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో సహజంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి వారికి తగిన మార్గదర్శకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. కార్యశాలలో సుమారు 100 మంది విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థినులు స్వయంగా తమ ఆలోచనలకు పద రూపమిస్తూ పలు చక్కని పాటలు, గేయాలు రచించారు. చిన్నారుల ప్రతిభ, భావ వ్యక్తీకరణ, సృజనాత్మక ఆలోచనలను ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థినులు రాసిన పాటల్లో సామాజిక అంశాలు, ప్రకృతి, పర్యావరణం, దేశభక్తి, బాల్యం, విద్య, తల్లిదండ్రులు తదితర అంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నళిని దేవి మాట్లాడుతూ, విద్యార్థినుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని, వారికి సరైన అవకాశం, ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తే అద్భుతమైన సృజనాత్మక రచనలు చేయగలరని అన్నారు. ఈ పాటల కార్యశాలలో విద్యార్థినులు రాసిన ఉత్తమ పాటలు, గేయాలను సేకరించి పుస్తక రూపంలో తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం సంకల్పించిందని తెలిపారు. విద్యార్థినుల స్వీయ రచనలను ఒక పుస్తకంగా ప్రచురించడం ద్వారా వారి ప్రతిభకు గుర్తింపు లభించడమే కాకుండా, భవిష్యత్తులో మరింత మెరుగైన రచనలు చేయడానికి ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినులు రాసిన ఉత్తమ పాటలను ఎంపిక చేసి ప్రత్యేక పుస్తకంగా రూపొందించే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు ఆమె తెలిపారు. రాబోయే నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థినుల సృజనాత్మక రచనలతో కూడిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి ఈ కార్యక్రమం ఒక ప్రత్యేక వేదికగా నిలుస్తుందని అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి ఆత్మీయ అతిథిగా పాల్గొని విద్యార్థినుల ప్రతిభను అభినందించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సాహిత్యంపై ఆసక్తి పెరుగుతుందని, వారి ఆలోచనా విధానంలో మంచి మార్పు వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినులు భవిష్యత్తులో కూడా రచనా రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు, సిబ్బంది, సుమారు వంద మంది విద్యార్థినులు పాల్గొన్నారు. పాటల రచనలో పాల్గొన్న విద్యార్థినులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు